

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
నిజామాబాద్
కామారెడ్డి
గురువారం 23 జనవరి 2025 5 పేజీలు



### అర్హులందరికీ లబ్ది చేకూర్చేందుకే

# ప్రజా పాలన గ్రామ సభలు

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

## - సద్వినియోగం చేసుకోవాలని హితవు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

సంక్షేమ పథకాల ద్వారా అర్హులందరికీ లబ్ధి చేకూర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధి పొందేందుకు గాను అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఆర్మూర్ మండలం గోవింద్ పెట్, మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామాలలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఆయా పథకాల కింద అర్హులుగా గుర్తించబడిన వారి ముసాయిదా జాబితాను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారి నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం గ్రామ సభల్లో చదివి (మిగతా 2లో)




### పథకాల దరఖాస్తులు తీసుకోవడం

# నిరంతర ప్రక్రియ

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య, కామారెడ్డి బ్యూరో**

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు కోసం గత ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని వారు ఈ గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం తాడ్వాయి మండలం బ్రహ్మోజీవాడ గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ పథకాలలో అర్హత కలిగిన వారి పేర్లు రానివారు దరఖాస్తులు ఆయా కౌంటర్ లలో సమర్పించవచ్చని తెలిపారు. దరఖాస్తులు తీసుకోవడం నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామ సభల్లోనే కాకుండా ఎంపీడీఓ




కార్యాలయంలోని ప్రజాపాలన కౌంటర్ లో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని తెలిపారు. ఇపుడు సమర్పిస్తున్న దరఖాస్తుల పై పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభల్లో చదివిన జాబితాలపై అభ్యంతరాలు, ఆక్షేపణలు, చేర్పులు ఉంటే పూర్తి వివరాలు గ్రామ సభలో తెలియజేయవచ్చని తెలిపారు. అనంతరం వివిధ పథకాల కోసం ఏర్పాటు చేసిన కౌంటర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి రాజారాం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సయ్యద్ సాజిద్ అలీ, పంచాయతీ కార్యదర్శి రేణుక, వ్యవసాయ అధికారి నర్సింలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



### నిర్మాణ పనులు పరిశీలించిన కామారెడ్డి శాసన సభ్యులు

# కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణ పనులను కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి బుధవారం రోజున పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల కామారెడ్డి సబ్ రిజిస్ట్రార్, మరియు కార్యాలయ సిబ్బంది , (మిగతా 2లో)



# అర్హుల జాబితా పై నిలదీతలు నిరసనలు

## - ఫీల్డ్ సర్వే చేయని వ్యవసాయ అధికారిపై చర్యలు తీసుకోవాలి..

## - భర్తకు రైతు భరోసా భార్యకు ఆత్మీయ భరోసా..

**సూర్య-నవీపేట్:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపికను సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించగా రెండవ రోజైన మంగళవారం చాలా చోట్ల గ్రామసభలు రసభసగా మారాయి. జాబితాలో అర్హుల పేర్లు గల్లంత కావడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. తమ పేర్లు ఎందుకు లేవని అధికారులను నిలదీశారు. అందులో భాగంగా మండలంలోని మొకన్ పల్లి గ్రామం లో నిర్వహించిన గ్రామసభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా జాబితాలో అనర్హుల పేర్లు ఉండటంలో అధికారులపై జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. భర్తకు రైతు భరోసా, భార్యకు ఆత్మీయ భరోసా ఎలా సాధ్యమని ప్రశ్నించారు. 653 సర్వే నెంబర్ లో రాళ్లు గుట్టలు ఉండగా వ్యవసాయ అధికారి రాజ్ హసా ఫీల్డ్ సర్వే చేయకుండానే వాటిని రైతు భరోసాకు ఎలా ఎంపిక



చేస్తారని గ్రామస్తులు రాజ్ హాసా ను నిలదీశారు. లబ్ధిదారుల ఎంపిక జాబితాలో చాలామందికి ఇంటి పేరు లేకపోవడంతో అది ఎవరి పేరో తెలియక గ్రామస్తులు అయోమయానికి గురైనారు. భర్తకు వ్యవసాయ భూమి ఉంటే భార్యను ఆత్మీయ భరోసాకు ఎలా ఎంపిక చేస్తారని, ఇంటిపేరు లేకుండా లక్ష్మి అనే పేరుతో ఏడెనిమిది మంది అర్హులు జాబితాలో ఉంటే వారిని ఎలా గుర్తించాలని. ఫీల్డ్ ఎంక్వయిరీ చేయకుండా లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలను అధికారులు నీరు కారుస్తున్నారని (మిగతా 2లో)

# వివిధ గ్రామ సభల్లో పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అర్హులైన వారందరికీ ప్రజాపాలన కార్యక్రమం క్రింద లబ్దిచేకూర్చడం జరుగుతుందని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. బుధవారం బాన్సువాడ మున్సిపల్ వార్డ్ నెం. 8,9,10,11 లలో జరిగిన వార్డు సభల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను వార్డు, గ్రామ సభల్లో చదివి వినిపించడం జరుగుతుందని, అట్టి జాబితాలో పేర్లు లేనటువంటి వారు, కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు వార్డు, గ్రామ సభల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లలో సమర్పించ వచ్చు అని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం దరఖాస్తు (మిగతా 2లో)



# అర్హులందరికీ లబ్ధి చేకూర్చేందుకే ప్రజా పాలన గ్రామ సభలు

(మొదటి పేజీ తరువాయి)

వినిపించిన పేర్లు ముసాయిదా జాబితా మాత్రమేనని, ఇందులో అనర్హులు ఉంటే వారి పేర్లను లబ్ధిదారుల జాబితా నుండి తొలగించడం జరుగుతుందన్నారు. అదే సమయంలో ఇంకనూ ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే వారి నుండి దరఖాస్తులు స్వీకరించేందుకే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. ఒకవేళ ఏవైనా కారణాల వల్ల గ్రామ సభలలో ఎవరైనా దరఖాస్తులు చేసుకోలేకపోయిన వారు ఈ నెల 24వ తేదీ అనంతరం మండల పరిషత్ కార్యాలయాలలో గల ప్రజా పాలన సేవ కేంద్రాలలో కూడా దరఖాస్తులు అందించవచ్చని సూచించారు. ఇప్పటి వరకు వివిధ మార్గాల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రూపొందించిన ముసాయిదా జాబితాను ప్రజల పరిశీలన కోసం గ్రామ పంచాయతీ బోర్డులపై అతికించడం జరుగుతుందన్నారు. ముసాయిదా జాబితాలో అనర్హులు ఉన్నట్లు గుర్తిస్తే, అధికారులకు లిఖితపూర్వకంగా లేదా ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని, నేరుగా కూడా సంప్రదించవచ్చని కలెక్టర్ సూచించారు. సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ముసాయిదా జాబితాలో పేర్లు రాని వారు ఎలాంటి ఆందోళనకు, అపోహలకు గురి కావలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు తదితర పథకాల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తామని భరోసా కల్పించారు. ఈ మేరకు గ్రామాలలో అర్హులైన వారు ఆయా సంక్షేమ పథకాల కింద దరఖాస్తులు చేసుకునేలా విద్యావంతులు, యువకులు ,గ్రామ పెద్దలు చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు.

**సైబర్ మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి**

కాగా, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని సుంకేట్ గ్రామసభలో స్థానిక ఎస్.ఐ ప్రజలను అప్రమత్తం చేశారు. సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని ఎవరైనా కొత్త ఫోన్ నెంబర్ల నుండి కాల్ చేస్తే, అలాంటి వారిని నమ్మకూడదని, సంబంధిత అధికారులను సంప్రదించి నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఫోన్లో బ్యాంక్ ఖాతా నెంబర్లు, ఓటీపీ నెంబర్లు, ఆధార్ కార్డు నెంబర్లు తెలుపవద్దని జాగ్రత్తలు సూచించారు. గ్రామ సభలలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస రావు, మోర్తాడ్ ఎంపీడీఓ బ్రహ్మానందం, తహశీల్దార్ సత్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బడిహీడు పిల్లలు బడిలో ఉండాలి

## - పిల్లలతో పని చేయిస్తే చట్టరీత్య నేరం

**సూర్య,లింగంపేట్**

లింగంపేట్ మండల బలాపూర్ గ్రామంలో బడిమానేసిన పిల్లలను క్లస్టర్ రిసర్స్ పర్సన్ సత్యనారాయణ పిల్లలను బడిలో చేర్పించారు. బుధువారం లింగంపేట్ మండలంలోని బలాపూర్ గ్రామంలో నిర్వహించిన సర్వేలో భాగంగా 12 సంవత్సరాల బ్యాటరీ శిరీష గత సంవత్సరం నుంచి జడ్పిహెచ్ఎస్ బలాపూర్ పాఠశాలలో 7 వ తరగతిలో చదువుతూ మానసిక స్థితి బాగ లేక బడి మానేసిందని తల్లి,దండ్రులు తెలిపారు. విద్యార్థి మానసిక స్థితి వల్ల పాఠశాలకు దూరమైన పిల్లలను భవిత సెంటర్ లింగంపేట్ కి ప్రతిరోజు పంపాలని తండ్రి రాజలింగం,తల్లి ప్రమీలకు సూచించారు.ఇట్టి విద్యార్థులకు ప్రత్యేక



అవసరాలు,బోధన అందిస్తారని కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సిఆర్పి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం 6 సంవత్సరాల నుంచి14 సంవత్సరాల వయస్సుకు తగిన తరగతిలో ఉండాలన్నారు.కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగు లేనివారికి విద్యార్థులకు హాస్టల్ వసతిని కల్పిస్తామన్నారు.15 సంవత్సరాల వయసు నుంచి 19 సంవత్సరాల వయసు మధ్యలో చదివి బడి మానివేసిన విద్యార్థుల కోసం ఓపెన్ టెన్త్,ఓపెన్ ఇంటర్ చదువుకోవడానికి కోసం కావలసిన ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సౌకర్యాన్ని బడిమానేసిన పిల్లలు ఉపయోగించు కోవాలన్నారు.పిల్లలను పనులకు తీసుకెళ్లి పనులు చేయించడం చట్టరీత్యా నేరం అవుతుందన్నారు.పిల్లలతో పని చేయించుకున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలను రెచ్చగొట్టడమే మీ పనా

## - బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ వెల్లడి

**సూర్య, మోర్తాడ్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనపై దృష్టి పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ పోతుంటే, మరోవైపు బిఆర్ఎస్ నాయకులు ప్రజలను రెచ్చగొట్టడమే పనిగా పెట్టుకోవడం సరైన పద్ధతి కాదని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేకంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టి ముందుకు వెళుతుందన్నారు. ఇది జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు ప్రజలను మాటలతో రెచ్చగొడుతూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. బాల్కొండ నియోజకవర్గం అన్ని మండలాల పరిధిలో కలిపి 246 కళ్యాణ లక్ష్మి చెక్కులు నవంబర్ నెలలో మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటివరకు మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఇవ్వకుండా బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంచకుండా ఆపడం ఎంతవరకు సమంజసం అన్నారు. మరో వారం రోజుల్లో చెక్కుల



కాలపరిమితి ముగిసిపోతుందన్నారు. లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయకుండా ప్రోటోకాల్ ను అగౌరపరుస్తున్నారన్నారు. గ్రామ సభల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయండి అని రెచ్చగొట్టడం ద్వారా ప్రజలకు ఎలాంటి సంకేతాన్ని ప్రశాంత్ రెడ్డి అందిస్తున్నారని అన్నారు. నాలుగు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు పారదర్శకంగా అందేలా గ్రామసభల ద్వారా లబ్ధిదారులను గుర్తించనున్నట్లు చెప్పారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు , అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని సునీల్ కుమార్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయన్ని అందించే కార్యక్రమం ఈనెల 26న అమలు చేయబోతున్నట్లు తెలిపారు. జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి అపోహలకు లోను కావద్దని చెప్పారు. రేషన్ కార్డుల జారీ ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పు భారం మోపి ప్రభుత్వ పాలనపై పెనుబారం మోపిందన్నారు. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఒక్కొక్కటిగా పథకాలు నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతుందన్నారు. గతంలో ఉద్యోగస్తులకు జీతభత్యాలు, పెన్షన్ దారులకు పెన్షన్ డబ్బులు సరైన సమయానికి అందేవి కాదన్నారు. ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రతి నెల ఒకటవ తేదీననే అకౌంట్లో డబ్బులు పడుతున్నాయని గుర్తు చేశారు. అంతేకాకుండా రైతుల వద్ద ధాన్యం సేకరించినప్పుడు గతంలో కడత పేరిట రైతులను నిలువెత్తు ముంచారన్నారు. ప్రస్తుతం రైతుల వద్ద సేకరించిన ధాన్యానికి సరైన సమయంలో ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సాధ్యమైతే ప్రజాక్షేత్రంలో ప్రజలకు న్యాయం జరిగేలా చూడండి, కానీ ప్రజలను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకోవాలనుకుంటే ఊరుకునేది లేదని సునీల్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుంకేట రవి, ముత్యాల రాములు, నర్సారెడ్డి, దేవా రెడ్డి, రంగు అనిల్ గౌడ్, పాలెపు నరసయ్య, జక్కు రాజేశ్వర్, అన్ని మండలాల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హుల జాబితా పై నిలదీతలు నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు. గ్రామసభ జరుగుతుండగానే ప్రత్యేక అధికారి ఎంపీఓ రామకృష్ణ మధ్యలోనే వెళ్లిపోయారు. లింగాపూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభను పరిశీలించిన ఆర్డిఓ రాజేంద్ర కుమార్.. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందిస్తుందని. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి చేరవేయాలన్న సంకల్పంతో ప్రభుత్వము ఉందని తెలిపారు. అర్హత కలిగి లబ్ధి పొందని వారు ప్రజా పాలన గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## వివిధ గ్రామ సభల్లో పాల్గొన్న బాన్సువాడ సబ్ కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

సమర్పించనీ వారు ఆ తదుపరి మున్సిపల్ కార్యాలయంలో గానీ, ఎంపీడీఓ కార్యాలయంలో గాని సమర్పించవచ్చు అని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పారు. వార్డు, గ్రామ సభల్లో చదివిన జాబితాల్లో అనర్హులు ఉంటే తెలియజేయాలని, అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే పూర్తి వివరాలు తెలియజేయాలని తెలిపారు. అనంతరం నసురుల్లాబాద్, బీర్కూర్ మండలం తిమ్మాపూర్ లలో జరిగిన గ్రామ సభలలో సబ్ కలెక్టర్ పాల్గొని, గ్రామ సభల్లో నిర్వహిస్తున్న వాటిని పర్యవేక్షిస్తున్నారు. గ్రామస్తులు, పట్టణ వాసులు తెలిపిన అభ్యంతరాలను అధికారులకు తెలియపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా సభల్లో మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయం, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి శాఖల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

### నిర్మాణ పనులు పరిశీలించిన కామారెడ్డి శాసన సభ్యులు

## కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

స్టాంప్ వెండర్లు తనని కలిశారని స్వంత భవనం లేక పాత రాజంపేట లో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కార్యాలయంలో రిజిస్ట్రేషన్ లు జరగటం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. ప్రజలకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని భవన నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకున్నామని, స్థానికంగా వచ్చే ఫిబ్రవరి నెలలో స్వంత భవనంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలై ప్రజలకి ఇబ్బందులు తప్పుతాయని అన్నారు. ఆయన వెంట రిజిస్ట్రేషన్ కార్యాలయ అధికారులు ఇతర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ అమలు చేస్తాం

**సూర్య రెంజల్**



అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని మండల ప్రత్యేక అధికారి వాజిద్ హుస్సేన్, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో వెంకటేష్ జాదవ్, ఏవో శ్రీనివాస్ రావు లు అన్నారు. బుధవారం మండలంలోని కల్యాపూర్, దూపల్లి, కిషన్ తాండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామసభల లో లబ్ధిదారుల పేర్లను తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ గృహాలు, రేషన్ కార్డు సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు ఒకవేళ నమోదు కాకపోయి ఉంటే మా వారు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విడుదల వారీగా సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ సభలో చదివి వినిపించిన జాబితాలలో ఏవైనా పొరపాట్లు ఉంటే తెలియజేయాలని అన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిడెంట్ శ్రీనివాస్, ఆర్ఐ రవికుమార్, డాక్టర్ విట్టల్, ఏపీఎం చిన్నయ్య, ఏపీవో రమణ,పంచాయతీ కార్యదర్శుల నవీన్, సాయిబాబా, షేక్ సలీం, మాజీ సర్పంచ్ సాయ రెడ్డి, నాయకులు సిహెచ్ రాములు, ఒడ్డెక్క మోహన్, బాబన్న, విజయ్, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకెన్ డ్రైవ్ లో ఇద్దరికీ జైలు శిక్ష

**సూర్య ఇందూరు :**

డ్రంకన్? డ్రైవ్? కేసులో కోర్టు ఇద్దరికి జైలు విధించినట్లు ఒకటో టౌన్? ఎస్?హెచ్?వో రఘుపతి తెలిపారు. నగరంలో గాంధీ చౌక్?లో డ్రంకన్? డ్రైవ్? తనిఖీలు చేపట్టగా శంకర్?, రాజేశ్? అనే వ్యక్తులు మద్యం సేవించి పట్టుబడ్డారు. వీరికి పోలీసులు కౌన్సెలింగ్? నిర్వహించి బుధవారం సెకండ్? క్లాస్? మేజిస్ట్రేట్? ఎదుట హాజరుపర్చారు. దీంతో న్యాయమూర్తి వీరికి రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్?హెచ్?వో తెలిపారు.

# అర్హులకే సంక్షేమ ఫలాలు

## - గ్రామ సభలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

**మోర్తాడ్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల అమలులో అర్హులైన వారికే సంక్షేమ ఫలాలు అందుతాయని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. మోర్తాడ్ మండలం సుంకేట్ గ్రామంలో బుధవారం చేపట్టిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామ సభలో గ్రామ ప్రజలు లేవనెత్తిన సమస్యలు, రేషన్ కార్డు జాబితాతో పాటు పలు అంశాలపై గ్రామస్తులకు కలెక్టర్ వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి లబ్ధి చేకూరుతుందన్నారు. ఈనెల 26 నుండి ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాలకు అర్హులైన వారు గ్రామసభల్లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. గ్రామ సభలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను కలెక్టర్ సమక్షంలో గ్రామ కార్యదర్శి చదివి వినిపించారు. అర్హులైనప్పటికీ జాబితాలో పేర్లు రాని వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఒకవేళ గ్రామ సభకు అనివార్య కారణాలవల్ల రానివారు ఈ నెల 24 తర్వాత మండల పరిషత్ కార్యాలయంలో గాని తహసిల్దార్ కార్యాలయంలో గాని దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టర్ గ్రామస్తులకు తెలిపారు. అధికారులు పరిశీలించిన లబ్ధిదారుల జాబితాను సంబంధిత గ్రామపంచాయతీ బోర్డుపై అతికించడం జరుగుతుందన్నారు. అయితే అతికించిన జాబితాలో అనర్హులు ఉన్నట్లయితే అధికారులకు లిఖితపూర్వకంగా గాని ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చునన్నారు. సంక్షేమ పథకాల అమలు ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, జాబితాలో పేర్లు రానివారు చింతించాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా చూస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

### సైబర్ మోసాలపై అవగాహన

సుంకేట్ గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభలో మోర్తాడ్ ఎస్సై విక్రం గ్రామస్తులకు సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని సైబర్ నేరగాళ్ళు మాయమాటలు చెప్పి మోసాలు చేసే అవకాశం ఉందని గ్రామస్తులను చైతన్య పరిచే విధంగా ఎస్సై వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ వివరాలు అడిగితే తెలుపవద్దన్నారు. మీ వ్యక్తిగతమైన సమాచారాన్ని ఇతరులకు ఇవ్వకూడదన్నారు. తరచూ ఎవరైనా ఫోన్ ద్వారా ఇబ్బందులకు గురి చేస్తే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ గ్రామసభ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో, ఏవో తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు..!

## - మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సంతోష్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మధన్ మోహన్ ఆదేశాల మేరకు అన్న సార్ గ్రామంలో మంగళవారం రాత్రి పల్లె నిద్ర కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కుడుముల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సంతోష్, ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పల్లె నిద్ర కార్యక్రమానికి ముందు అన్నాసాగర్ గ్రామంలో పర్యటించారు, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుమల సత్యనారాయణ, గ్రామస్తులతో మాట్లాడారు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనుల గురించి కాంగ్రెస్ చేపడుతున్న సంక్షేమా పథకాలను అన్నసాగర్ గ్రామంలో గడప గడపకు తిరుగుతూ వివరించారు, జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నూతన రేషన్ కార్డులు ప్రభుత్వం ఇస్తుంది అని తెలిపారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ ఏవైనా సమస్యలు ఉంటే కో- ఆర్డినేషన్ కమిటీ సభ్యులకు తెలపాలన్నారు. అదేవిధంగా గ్రామ సభల్లో పాల్గొని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ సంతోష్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరూ ఐక్యమత్యంగా ఉండి సర్పంచ్ అభ్యర్థులను, ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించుకోవాలని తెలియజేసారు ఈ పల్లె నిద్ర కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి,మాజీ ఎంపిటిసి గురుప్రతాప్, పెద్దారెడ్డి మాజీ ఎంపీటీసీ సంతోష్ ,డైరెక్టర్ గంగా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోసాన్ పల్లి లింగం, రామా గౌడ్, గ్రామ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి,మండల యూత్ ఉపాధ్యాక్షుడు కిరణ్, అశోక్ రెడ్డి,హైమద్, మహేష్,సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి లో పామాయిల్ యూనిట్ హర్షణీయం

## - జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్

**సూర్య కామారెడ్డి/బీబీపేట్**



దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సు 2025లో తెలంగాణ కు పెట్టుబడులు భారీగా మొదలవడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రముఖ అంతర్జాతీయ కంపెనీ నిత్యావసర వస్తువుల తయారీలో ప్రపంచంలోనే పేరొందిన బ్రాండ్లలో ఒకటైన యూనివలివర్ గ్లోబల్ సంస్థతో, కీలక ఒప్పందం కుదిరిందన్నారు. కామారెడ్డి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఉత్పత్తి కేంద్రం, మరో చోట బాటిల్ క్యాప్ లను తయారు చేసే యూనిట్ ను తెలంగాణలో ఏర్పాటు చేస్తామని సంసిద్ధత వ్యక్తం చేసి ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోవడం గర్వకారణమన్నారు. కామారెడ్డి జిల్లాలో రైతులు అధికంగా ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తున్నారని ఆయిల్ ఫామ్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామన్న నిర్ణయంతో పామాయిల్ రైతులకు గిట్టుబాట ధర లభిస్తుందని,స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని రైతులు, యువత హర్శం వ్యక్తం చేస్తున్నారన్నారు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధి , రైతుల ఆదాయాన్ని స్థిరంగా పెంచేందుకు ప్రత్యేక దృష్టి సాధించిందడానికి ఇదే నిదర్శనమన్నారు రైతుల అభివృద్ధి, యువత సంక్షేమం కోసం అంతర్జాతీయ కంపెనీతో ఒప్పందం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రివర్గానికి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి జిల్లా రైతాంగం తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# 33/11 ను సందర్శించిన ఇన్చార్జి సిజిఎం అశోక్ కుమార్

## - ప్రమాదం జరిగిన తీరును ఆయన పరిశీలించారు

**సూర్య కామారెడ్డి**

కామారెడ్డి పట్టణంలో మంగళవారం నాడు 33 /11 కెవి సబ్ స్టేషన్ ప్రమాదంవిషయమై బుధవారం నాడు విద్యుత్ ఉన్నతాధికారులు ఇంచార్జ్ హెచ్ ఆర్ డి ఐ ఆర్ సి జి ఎం ఎమ్మార్టీ బి అశోక్ కుమార్ ఎస్సీ ఈ శ్రవణ్ కుమార్ తో పాటు ఇతర అధికారులు తో కలిసి సిరిసిల్ల రోడ్లోని రాజీవ్ పార్క్ దగ్గర 33/11కె వి సబ్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సంఘటన జరిగిన స్థలాన్ని ప్రమాదం జరిగిన తీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. జరిగిన నష్టాన్ని అంచనాలు వేశారు. ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్ మరమ్మత్తు పనులు వెంటనే ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. పూర్తి చేయాలన్నారు. పూర్తయిన వెంటనే ప్రారంభించాలని తెలిపారు. వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఆయనతోపాటు ఎస్ ఈ శ్రావణ్ కుమార్ డి ఈ కళ్యాణ్ చక్రవర్తి ఎమ్మార్టీ డి ఈ నాగరాజ్ డి ఈ ఈ టెక్ ప్రభాకర్ఈ ఈ సివిల్ స్వామి,ఏ డి ఈ కిరణ్ చైతన్య, సతీష్, జయరాజ్, శ్రీకాంత్ రావు రంజిత్ ప్రదీప్ కుమార్,హనుమంత్ రెడ్డి,, శ్రీనివాస్,మనోరంజన్,కార్తీక్, ఇతర విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు అవగాహన

## - కామారెడ్డి డిపో మేనేజర్ పి. ఇందిరా

**సూర్య కామారెడ్డి**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా కామారెడ్డి డిపో మేనేజర్ పి ఇందిరా కామారెడ్డి దేవునిపల్లి లో గల తెలంగాణ ఉమెన్స్ రెసిడెన్షి యల్ స్కూల్ లింగంపేట్ కామారెడ్డి కి వెళ్లి అక్కడి పిల్లలకు రోడ్డు భద్రతపై భద్రత నియమాల గురించి మాట్లాడుతూ పిల్లలకు రోడ్డు భద్రత మీద వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల లో గెలుపొందిన విద్యార్థినిలకు మొదటి బహుమతి %ూా%. రోష్ణ రెండవ బహుమతి %చీ%. శ్రీ వర్షిని మూడోవ బహుమతి %వీ%. సంజనకు %ు+ూా=ుజ% డిపో మేనేజర్ ఇందిరా గారిచే బహుమతులు అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో లో %ు+ఔ=ూా/జీజ(+%)/ లింగంపేట్ కామారెడ్డి ఉపాధ్యాయులు సిబ్బంది మరియు కామారెడ్డి డిపో మెకానికల్ ఫోర్ మెన్ సమీర్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మాస్టర్ ప్లాన్ రద్దుకు కృషి చేస్తాం.

## - మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి.

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి మాస్టర్ ప్లాన్ రద్దుకు కృషి చేస్తామని, ఎవరు అధైర్యపడవద్దని, ఎల్లపుడు రైతన్నలకు అండగా ఉంటామని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియా అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ., తను కూడా రైతు బిడ్డని అని, తన వంతు సహాయ సహకారాలు రైతన్నలకు ఎల్లవేళలా ఉంటాయని తెలియజేశారు. ఈ మాస్టర్ ప్లాన్ రద్దు విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇన్చార్జ్ మంత్రిజూపల్లి కృష్ణారావు వద్దకు వెళ్లి మాస్టారు ప్లాన్ రద్దు చేయిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, రైతన్నలు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంబించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలం లోని భవానిపేట్ గ్రామంలో బుదువారం సీసీ రోడ్డు పనులను బుదవారం టిపిపిసి మైనార్టీ సెల్ ప్రదానకార్యదర్శి రఫీయొద్దిన్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశానుసారం గ్రామంలోని ఎన్ఆర్ఈజీఎస్ పథకం నిధుల నుండి 5 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో సిసి రోడ్డు పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రోడ్లు బాగుండాలనే ఉద్దేశంతో గ్రామ గ్రామాన సీసీ రోడ్లు ఎమ్మెల్యే మంజూరు చేయిస్తురని పేర్కొన్నారు. రోడ్లను నాణ్యత ప్రమానాలతో వేయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జీవన్, దర్శనం సాయిలు,ముకుందంగారి సాయిలు, నాగులూరి సాయిలు,కొలిమి లక్ష్మీనారాయణ, సందీప్,వడ్ల విట్టల్,పోచయ్య, మదర్ పాష,మాజీ ఎంపీటీసీ యాదుల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

# లిరెంజర్లలో పర్యావరణ పరిరక్షణలి

**సూర్య / ముప్కాల్**



జిల్లా పరిషత్ రేంజర్ల పాఠశాలలో సిజిఆర్ కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థ వారు గత నవంబర్ డిసెంబర్ నెలలో మండలానికి ఒక పాఠశాలని ఎపిక చేసుకుని గైడ్ టీచర్ కు రంగారెడ్డి జిల్లాలోని కడ్తాల్లో మూడు రోజుల శిక్షణ ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పాఠశాలలో చేపట్టిన కార్యక్రమంలో పరిశీలించడానికి పాఠశాలకు రావడం జరిగింది విద్యార్థులు తయారు చేసిన పనికిరాని వస్తువులతో ఉపయోగకరమైన వస్తువులు తయారు చేసిన వాటిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు ఇందులో భాగంగా సిజీఆర్ ప్రోగ్రాం ఇన్చార్జి నగేష్ జిల్లా ఇన్చార్జి శంకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాలంలో జాతీయ సెమినార్

**సూర్య కామారెడ్డి**

ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వృక్షశాస్త్ర విభాగము, కామారెడ్డి మరియు ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ కరీంనగర్ సంయుక్తంగా నిర్వహించిన "మేధా సంపత్తి హక్కులు- ఉన్నత విద్యలో పరిశోధన "అను అంశంపై ఒక్కరోజు జాతీయ సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో డా. కే. విజయ్ కుమార్ ,ప్రిన్సిపల్ జీఏఎస్సి కామారెడ్డి మరియు ప్రిన్సిపల్ ఎస్ ఆర్ ఆర్ కరీంనగర్ ప్రొ. కే రామకృష్ణ గారు ప్రిన్సిపల్ ఎస్ ఆర్ ఆర్ కరీంనగర్ గారు,పాట్రన్స్ గా వ్యవహరించారు.




డాక్టర్ తొగపూరు పవన్ కుమార్, సీనియర్ సైంటిస్ట్, ఐ ఎమ్ ఎమ్ టి సి ఎస్ ఐ ఆర్, భువనేశ్వర్ ,ఒరిస్సా ప్రధాన వక్తగా పాల్గొన్నారు. డాక్టర్ టి దినకర్ , డాక్టర్ టి శ్రీనివాస్ కన్వీనర్లుగా, బి శ్రీవల్లి మరియు డా.పి తిరుపతి ఆర్గనైజర్లుగా వ్యవహరించారు. డాక్టర్ కే విజయ్ కుమార్ ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిశోధనలో మేధాసంపత్తి హక్కులు ఎంతగానో తోడ్పడతాయని, ఈ పరిశోధనలు కేవలం విశ్వవిద్యాలయాలకు మాత్రమే పరిమితం కాదని, యూరప్ దేశాల కన్నా మనం ఎంతో వెనుకబడి ఉన్నామని, ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టు అభివృద్ధి చెందాల్సి ఉందని, అట్టి నైపుణ్యాలను విద్యార్థులు, అధ్యాపకులు నిరంతరం కృషితో అలవర్చుకోవాలని, అధినాతన పద్ధతులను పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విదేశాలలో (ఫిజీ ఐలాండ్) ఉద్యోగ అవకాశం

**సూర్య ఇందూర్ :**

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు విదేశాలలో (ఫిజీ ఐలాండ్) ఉద్యోగాల కోసం ఈ నెల 25న ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి బి. పి మధుసూదన్ రావు ఒక ప్రకటనలో తెలియజెసినారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ TOMCOM ), తెలంగాణ పరభుత్వంలోని కార్మిక, ఉపాధి శిక్షణ మరియు కర్మాగారాల శాఖ క్రంద ఒక రిజిస్టర్ రెక్యూమెంట్ ఏజెన్సీ , ఇది తెలంగాణా నుండి అర్హత కలిగిన, నైపుణ్యం కలిగిన మరియు సెమిస్కిల్డ్ కార్మికులకు విదేశీ ప్లేసెమెంట్ సులభారతం చేయడానికి ఒక నిర్మిష్ట ఆదేశంతో ఉంది.ఫిజీ ఐలాండ్ లో ,నిర్మాణ, IT ఫీల్డ్ మరియు Accounts కోసాం ఖ ళీలు ఉన్నాయి, అభ్యర్థులు కనీసం సంబంధిత విద్య అర్హతతో పటు అనుభవం మరియు ఆగ్లం (ఇంగ్లీష్) మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు 25-35 సంవత్సరాల మధ్య వయసుస కలిగి ఉండాలి. జిల్లా ఉపాధి కార్యాలయం %ూవీజూవీ% ద్వారా ఈ నెల జనవరి 25, 2025న జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, శివాజీ నాగర్ , నిజామాబాదు నందు ఏం రోల్ మెంట్ డ్రైవ్ నిర్వహిస్తుంది అర్హత కలిగిన అభ్యర్థులు ఈ డ్రైవ్ కి హాజరై రవి యొక్క రెస్యూమే లను tomcom. resume@gmail.co కు పంపగలరుమరిన్ని వివరాల కోసం ఈ నంబర్లను 94400 49861 / 94400 51452 / 98496 39539 ని సంప్రదించగలరు.

## టోల్ ప్లాజా సిబ్బందిని తొలగిస్తే ఆందోళన తప్పదు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా సిబ్బందిని తొలగిస్తే పెద్ద ఎత్తున ఆందో ళన కార్యక్రమాలు నిర్వహిస్తా మని, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ హెచ్చరించారు. టోల్ ప్లాజా కాంట్రాక్టర్ తన ఇష్టానుసారం సిబ్బందిని తొలగించి నూతన నియామకాలు చేపట్టినందుకు నిరసనగా టోల్ ప్లాజా సిబ్బంది చేపట్టిన ఆందోళనకు బుధవారం బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టోల్ ప్లాజా ఏర్పాటు అయిన నుండి అందులో పని చేస్తున్న ఉద్యోగులను తొలగిస్తామని, జీతాలు తగ్గిస్తామని యజమాన్యాలు బెదిరించడం సబబు కాదని, ఏ ఒక్క ఉద్యోగిని తొలగించిన పార్టీ తరపున సిబ్బందికి అండగా ఉంటామని, వెంటనే టోల్ ప్లాజా యజమాన్యం తన పద్ధతిని మార్చుకొని సిబ్బందికి వేతనాలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తునికి వేణు, సొసైటీ చైర్మన్లు భూమి రెడ్డి,వలకొండ వెంకటరెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి, మద్ది స్వామి, రైతుబంధు మాజీ కన్వీనర్ బోండ్ల రామచంద్రం, ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు అందే మహేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దాయారి సాయిరెడ్డి, బుర్రి గోపాల్, సరస్వతి ప్రభాకర్, బుర్రి గోపాల్, కందడి రమేష్ రెడ్డి, వాసు యాదవ్, వంగేటి చిన్న నర్సారెడ్డి, మల్లేష్ మల్లారెడ్డి పార్టీ నాయకులు, టోల్ ప్లాజా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కళాశాలకు సేవలు అందించినందుకు అభినందించిన ప్రిన్సిపాల్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కళాశాలకు వివిధ రకాల సేవలు అందించినందుకు గాను సతీష్ చంద్ర ను కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి అభినందించారు. కామారెడ్డి జిల్లా మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న సతీష్ చంద్ర తన 25 సంవత్సరాల సర్వీస్ ను విజయవంతంగా పూర్తి చేసుకొని, వృత్తి లో భాగంగా కళాశాల కు వివిధ రకాల సేవలు అందించినందుకు గాను, కళాశాల ప్రిన్సిపల్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపల్ మీనా, అకాడమిక్ కో ఆర్డినేటర్ వనజ తో పాటు కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం అతన్ని సన్మానించి అభినందనలు తెలియజేసారు.

## అర్హులైన ప్రతి పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందుతాయి.

**- కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ వి. విక్టర్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గ్రామ సభల్లో చదివిన జాబితాలో పేర్లు రానివారు ఇపుడు దరఖాస్తులు సమర్పించవచ్చని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. బుధవారం కామారెడ్డి మండలం షాబ్దిపూర్, సదాశివనగర్ మండలం తిరుమన్పల్లి గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కోసం ప్రజాపాలన దరఖాస్తు చేసుకొని పేరు రానివారు ప్రస్తుతం ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులు సమార్పించవచ్చని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అర్హులైన ప్రతీ పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అదేవిధంగా లబ్దుచేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామ సభల్లో కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, సదాశివనగర్ తహసీల్దార్ గంగా సాగర్, ఆయా మండలాల ఎంపీడీఓ లు, వ్యవసాయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రామసభలో దరఖాస్తు సమర్పించని వారు ఎంపీడీఓ కార్యాలయంలో ఇవ్వచ్చు

**- కామారెడ్డి అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గ్రామ సభలో చదివి వినిపించిన జాబితా ఏమైనా అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే తెలియజేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం పీట్లం మండలం మర్దండ, జోజి గావ్ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు కోసం గత ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను గ్రామసభల్లో చదివి వినిపించారు, అట్టి జాబితాల్లో అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే వివరాలు తెలియజేయాలని అన్నారు. పథకాలకు అర్హులై ఉండి పేర్లు రానివారు ప్రస్తుత గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామసభలో దరఖాస్తు సమర్పించని వారు ఎంపీడీఓ కార్యాలయంలో సమర్పించవచ్చు, నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అట్టి దరఖాస్తులను తదుపరి పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు. ఈ గ్రామ సభల్లో మండల ప్రత్యేక అధికారి, తహసీల్దార్లు, ఎంపీడీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఉద్యోగిని అభినందించిన జిల్లా కలెక్టర్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని 44వ జాతీయ రహదారిపై ఉన్న రవాణా శాఖ చెక్ పోస్టులో హెూమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి అశోక్ ఇటీవల ముంబైలో టాటా సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ మారథాన్ పోటీల్లో పాల్గొని నాల్గవ స్థానంలో నిలిచి, ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా బుధవారం అశోక్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎయంవిఐలు శంకర్,కృష్ణ,తేజ ఇర్షాద్ రవాణా సిబ్బంది ఉన్నారు .

## సాందీపని డిగ్రీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**సూర్య కామారెడ్డి**




స్థానిక సాందీపని డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు6 ప్రముఖ కంపెనీ PIRAMAL ఫైనాన్స్ లిమిటెడ్ వారు వివిధ ఉద్యోగాలకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో 255 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 51 మంది విద్యార్థులు ఎంపిక6%ఎఎఎ% కాబడ్డారు.ఈ కార్యక్రమంలో టాస్క్ ఆర్ఎం శ్రీనాథ్ రెడ్డి(, కళాశాల డైరెక్టర్ హరిస్మరణ రెడ్డి ప్రిన్సిపల్ సాయిబాబు, అకాడమిక్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్ , టాస్క్ ఇన్చార్జ్ గణేష్ పాల్గొని ఎంపిక %జ% విద్యార్థులని అభినందించారు..

## ఉత్సాహంగా జర్నలిస్టుల క్రీడలు...

**- జర్నలిస్ట్ ల క్రికెట్ టోర్నమెంట్ లో ఇందూరు లెవెన్ విజయం.**

**సూర్య ఇందూర్**



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ పోటీల్లో ఇందూర్ లెవెన్ జట్టు విజయం సాధించింది. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం నిర్వహించిన క్రికెట్ పోటీలను డిసిపి( అడ్మిన్) బస్వా రెడ్డి బాపూజీ వచనాలయం చైర్మన్ భక్తవత్సలం (ఢిల్లీ) హాజరై ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేసిన ఇందూర్ లెవెన్ జట్టు(కేసు రాజేష్) 16 నిర్ణిత ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి మొత్తం 131 పరుగులు చేశారు. 132 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన నిజామాబాద్ లెవెన్ జట్టు (పులగం శ్రీకాంత్) 16 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి కేవలం 86 పరుగులు చేసి ఓటమి చెందారు.జర్నలిస్టు అంజు అత్యధికంగా 31 పరుగులు చేయడం విశేషం... రన్నర్ విన్నర్ జట్లను జర్నలిస్టులు అభినందించారు

## సాలురలో అన్నదానం

**సూర్య, బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గం సాలురా మండల కేంద్రంలో గల హనుమాన్ మందిరం వద్ద అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ జరిగి నేటికీ ఏడాది సందర్భంగా అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం ఉదయం 3 గంటల నుంచి భక్తి శ్రద్ధలతో స్వామివారికి అభిషేకాలు చేసి పూలమాలతో అలంకరించి, భక్తిశ్రద్ధలతో భజనలు కీర్తనలు చేసి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సాలూర గ్రామ యువకులు, పెద్దలు అందరూ కలిసి ప్రతి ఒక్కరూ భగవంతుని ఆశీర్వాదం తీసుకున్నారు . అనంతరం ఉదయం 8 గంటలకు అన్నవితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్నప్రసాదాన్ని చిన్నపిల్లలు యువకులు గ్రామ ప్రజలు అందరు కలిసి అన్న ప్రసాదము ను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు సాలూర గ్రామ పెద్దలు , యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బైరాపూర్ లో గ్రామసభ రసాభాస

**సూర్య, బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని బైరాపూర్ గ్రామంలో బుధవారం రోజు అధికారులు గ్రామసభని నిర్వహించారు. ఈ గ్రామ సభలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారు. అనంతరం జరిగినట ువంటి సభలో తమ పేర్లు రాలేదంటూ గ్రామ ప్రజలు ఆందోళన చేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రత్యేక అధికారిని నిలదీశారు. అర్హులము అయినప్పటికీ జాబితాలో పేర్లు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పోలీసులు మరియు అధికారులు కలగజేసుకొని గ్రామ ప్రజలకు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది. అధికారులు మాట్లాడుతూ అర్హులైనటువంటి లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ప్రజా పాలనకు సంబంధించి దరఖాస్తులు నిరంతర ప్రక్రియ అని సర్దిచెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి కృష్ణ కుమారి గ్రామ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## నడిమి తండాలో సీసీ రోడ్ ప్రారంభం

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలం నడిమి తండా గ్రామంలో సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలో లేత మామిడీ తండా రోడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉండడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలుసుకున్న ఎలారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గ్రామానికి రూ. 5 లక్షలు సీసీ రోడ్ కోసం మంజూరు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, గ్రామ అధ్యక్షులు దేవిసింగ్, సెర్ సింగ్, బల్ సింగ్, రమేష్, జవహర్, శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి మెరిట్ స్కాలర్షిప్ ..!

**- 1980-82 పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో బొల్లారం పాఠశాల విద్యార్థులకు పైబెట్టును పంపిణీ**

**- ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం కు శాలువాతో సన్మానం**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి ప్రభుత్వ కళాశాల లో చదివిన 1980 – 82 కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు చౌదరి, ఎస్ ఎన్ ఎస్ మూర్తి, ప్రింటింగ్ ప్రెస్ బాబు, ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఎల్లారెడ్డి ప్రభుత్వ కళాశాలలో ఘనంగా నిర్వహించారు పూర్వ విద్యార్థుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం హాజరయ్యారు ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఉపాధ్యాయులు నునుగొండ ఆంజనేయులు సభ అధ్యక్షత వహించారు 1980 –82 కు చెందిన పూర్వ విద్యార్థులు కళాశాల విద్యార్థులకు రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని స్థానిక రిటైర్డ్ ఉపాధ్యాయుడు నునుకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామని




చెప్పారు కళాశాల విద్యార్థులను ఉద్దేశించి రిటైర్డ్ ఉపాధ్యాయులు నునుగొండ ఆంజనేయులు మాట్లాడారు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 2025 లో రాబోయే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించే విధంగా తన వంతుగా కృషి చేస్తానని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తానని తెలిపారు సాధించిన మొదటి విద్యార్థికి పదివేల రూపాయలు బహుమానంగా అందజేస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు, అనంతరం ఇంటర్మీడియట్ మోడల్ అధికారి షేక్ సలాం మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తమ భవిష్యత్తు దిశా నిర్దేశం చేసుకోవాలని సూచించారు అనంతరం 1980 82 పూర్వ విద్యార్థులు నాగిరెడ్డిపేట మండలంలోని బొల్లారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా టైం బెల్టును పంపిణీ చేసిన చేశారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన ఉపాధ్యాయులు చౌదరి, ఎన్ ఎస్ మూర్తి , ప్రింటింగ్ ప్రెస్ బాబు తో కలిసి నోడల్ అధికారి షేక్ సలాం కు శాలువాతో సన్మానం చేసి పూల బొకేలు అందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ . డీ నిజాం , కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, 1980 –82 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఎన్ఎస్ఏ మూర్తి, చౌదరి, బాబు, షానుర్ ,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు నిరసనల మధ్య కొనసాగిన గ్రామసభలు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన గ్రామసభలు నిరసనల మధ్య కొనసాగుతున్నాయి. బుధవారం రెండో రోజు మండలంలోని గురజాకుంట, జంగంపల్లి,ఇసన్నపల్లి, అయ్యవారిపల్లి గ్రామాలలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారుల సమక్షంలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో నూతనంగా మంజూరైన రేషన్ కార్డుల వివరాలు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పేర్లు చదివి వినిపించారు. దీంతో ఆయా గ్రామస్తులు అర్హులైన వారి పేర్లు కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులకు సంబంధించిన వారికి మాత్రమే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా వచ్చిందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయా గ్రామాల గ్రామస్తులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని రజిత, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎమ్మార్వో శివప్రసాద్, అయ్యవారిపల్లి ప్రత్యేక అధికారి శ్రీనివాస్, గురజాగుంట ప్రత్యేక అధికారి డాక్టర్ దేవేందర్, ఇసన్నపల్లి ప్రత్యేక అధికారి డాక్టర్ ఆనందం, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, ప్రశాంత్ కుమార్, గుడిసె బాబు అఖిలపక్ష నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అర్హులకు ఇందిరమ్మ భరోస పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**- డిఆర్డిఏ పిడి సురేందర్**

**సూర్య,లింగంపేట్**



అర్హులకు ఇందిరమ్మ భరోస పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని డిఆర్డిఏ పిడి సురేందర్ అన్నారు. ఆయన బుధవారం లింగంపేట్ మండలంలోని పరుమల్ల,శట్పల్లి,గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియని తెలిపారు. పథకాలు రానివారు దిగులు చెందవద్దని మళ్ళీ దరఖాస్తు చేసు కొవచ్చని పేర్కొన్నారు. ప్రజలు సమన్వయంతో గ్రామసభలో అధికారులకు సహకరించాలని సూచించారు. మండలంలోని అయ్యపల్లి తండా, ఎక్కపల్లి,అయ్యపల్లి,మాలోత్ తాండ,శెట్పల్లి సంగారెడ్డి,మాలోత్ సంఘ్య నాయక్ తండా, మాలపాటి,సజ్జన్పల్లి,గ్రామాల్లో గ్రామసభలు కొనసాగాయి ప్రజలు దరఖాస్తులను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, తహసిల్దార్ నరేందర్,ఎంపీఓ మలహరి, వ్యవసాయ అధికారి అనిల్ కుమార్,ఆయగ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ప్రత్యేక అధికారులు, అంగన్వాడి టీచర్లు,ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులకే సంక్షేమ పథకాలు

**- అదనపు కలెక్టర్ అంకిత్ కుమార్**

**సూర్య మాక్లూర్**



అర్హులకే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అదనపు కలెక్టర్ అంకిత్ కుమార్ స్పష్టం చేశారు. మండలంలోని గుంజీలి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామస భలో అదనపు కలెక్టర్ అంకిత్ కుమార్,శిక్షణ కలెక్టర్ సంకేత్ కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ గుర్తు చేశారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామసభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకొని వారితో పాటు,అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుంచి కూడా ఆర్జీలు స్వీకరించారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహాలు,అనవసర ఆందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మెన్ అశోక్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవి ప్రకాష్,సుపరిండెంట్ లక్ష్మారెడ్డి,గ్రామ కార్యదర్శి వినయ్,కాంగ్రెస్ నాయకులు గంగన్న,సలీం, శ్రీనివాస్,ఆంజనే యులు,హరీష్,రాజ ేశ్వర్,వేణు,తదితరు లు పాల్గొన్నారు.

## బీర్కూరు మండలం మున్నూరు కాపు యువ కమిటీ ఎన్నిక

**సూర్య,బీర్కూర్ .**



బీర్కూర్ మండల కేంద్రములో బుధవారం రోజు మున్నూరు కాపు నూతన యువ కమిటీని ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్ ఆదేశానుసారం రాష్ట్ర కార్యదర్శి దొంగిల్లా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా బోగడమీది సాయిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనటువంటి సాయి మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి కృషి చేస్తాననీ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల కమిటీ ఉపాధ్యక్షుడిగా అరిగే ధర్మతేజ, కార్యదర్శిగా గంద్యాటం గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా రేంజర్ల అనిల్ కోశాధికారిగా మేకల గాలు, సోషల్ మీడియా కన్వీనర్ గా కొట్టే వినేష్ ఇతర సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువకులు మేకల రాజు, కొట్టే సునీల్, ధనుంజయ్, సంజీవ్, పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య రెంజల్ :**

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నటువంటి ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు ఎస్సై ఈ సాయన్న తెలిపారు. ఎస్సై కథనం మేరకు రెంజల్ మండలంలోని బోర్గం గ్రామ శివారులో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నటువంటి ఇసుక ట్రాక్టర్ ని పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు. తదుపరి చర్యల కొరకై తహసిల్దార్ కు అప్పగించనున్నట్లు ఎస్సై తెలిపారు.

## పల్లె దావఖాన నిర్మాణ పనులను పరిశీలించిన వైద్యులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని ఇసన్నపల్లె గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పల్లె దావఖాన నిర్మాణ పనులను మండల వైద్యాధికారి దివ్య బుధవారం పరిశీలి ంచారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో నిర్మిస్తున్న పల్లె దావకాన నిర్మాణ పనులు త్వరలో పూర్తవుతాయని ఆమె చెప్పారు. అంతకుముందు గ్రామంలో ఆరోగ్య కేంద్రంలో పిల్లలకు ఇచ్చే టీకాల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులకు సమయానికి టీకాలు ఇప్పించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, పల్లె దావకాన వైద్యులు ప్రశాంత్, ఏఎన్ఎం యశోద సిబ్బంది ఉన్నారు

## బాధితుని కుటుంబానికి మెన్నా ఫౌండేషన్ చేయూత

**సూర్య / ముప్కాల్:**



ఇటీవల ఆరోగ్యము బాగా లేక ఆసుపత్రి పాలయిన సంతోష్ కుటుంబానికి మెన్నా '%వీజుచీూ%' ఫౌండేషన్ సీఈవో రాచకొండ శ్రీనివాస్ గౌడ్ మంగళవారం రోజు సాయంత్రం తనవంతు సాయంగా రూ.78,000/- రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ కుటుంబ సభ్యులు రాచకొండ శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రజినీకాంత్, రామగౌడ్, కట్ట మహేష్, గద్దల గోపి, సంజీవ్ థామస్, కనకయ్య గౌడ్, కిషోర్ గౌడ్, సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారులి..



## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి

**సూర్య రెంజల్**

ప్రభుత్వం ప్రవేశపెడుతున్నటువంటి సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని ప్రత్యేక అధికారి, ఎంపీవో రఫీ హైమద్ అన్నారు. మండలంలోని కందకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలన గ్రామసభను నిర్వహించారు. 6 గ్యారంటీ దరఖాస్తులలో చేసుకున్న వారిలో అర్హులైఉంటే వారికి ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు అందుతాయి అన్నారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ గృహాలు, రైతు భరోసా పథకాలలో లబ్ధిదారులై ఉంటే వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయని, లేనియెడల వారు దరఖాస్తులను చేసుకుంటే విడుదల వారీగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గౌతమ్, పంచాయతీ కార్యదర్శులు భాస్కర్, సాయిలు, మాజీ సర్పంచ్ కళీమ్ బేగ్, నాయకులు గయసుద్దీన్, పురుకాన్,అవేజ్, సద్దాం, కారోబార్ సాజిత్,లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలోఉపకరణాలను అందజేస్తాం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రంలో దివ్యాంగుల శిబిరాన్ని స్థానిక వి కె వి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని 587 మంది వివిధ రకాల అంగవైకల్యం కలిగిన వికలాంగులు హాజరైనారు. ఈ శిబిరం లో 587 మందిని గుర్తించినట్లు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ప్రమీల తెలిపారు వీరికి అలిన్కో హైదరాబాద్ వారి ద్వారా ఎంపిక చేయబడిన వికలాంగులకు అలింకో కంపెనీ ద్వారా ఉచితముగా ఉపకారణాల త్వరలో పంపిణీ చేయబడుతుందని జిల్లా సంక్షేమ అధికారిని ప్రమీల తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి,, ఎల్లారెడ్డి శిశు సంక్షేమ శాఖ అధికారిని స్వరూప రాణి ఎల్లారెడ్డి , సూపర్వైజర్ లు , జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.